# జగన్ పోవాలి.. కూటమి గెలవాలి...



## -ప్రజలు కష్టాలు పోవాలంటే కమలానికి ఓటేయండి -పెదపూడిలో నల్లమిల్లి రోడ్ షో

**పెదపూడి,మేజర్ న్యూస్** : వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నోకష్టాలు పడ్డారని, ప్రజల కష్టాలు పోవాలంటే కూటమి అధికారంలోకి రావాలని అనపర్తి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం పెదపూడి మండలం కరకుదురులో భారీ రోడ్ షో నిర్వహించారు. కూటమి మ్యానిపెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అవ్వాతాతలకు నెలకు రూ.4 వేలు పెన్షన్ ను నేరుగా ఇంటి వద్దకే అందిస్తారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా కూటమి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చెందడమే కాకుండా అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతీఒక్కరు ఆలోచించి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న దగ్గుపాటి పురందేశ్వరి కు, ఎమ్మెల్యే గా తనకు కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.


17వ వసంతం

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,10 మే 2024



అనపర్తి నియోజకవర్గంలో ఫ్యాన్‌కు తీవ్ర ఎదురుగాలి వీస్తోంది.దీంతో ఫ్యాన్ రెక్కలన్నీ ఆగాలి ధాటికి కకలా వికలమవుతున్నాయి.నియోజకవర్గంలో సిట్టింగ్ వైసిపీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అవినీతి తారాస్థాయిలో జరిగిందని వస్తున్న ఆరోపణల మరకలను చేరుపు కోవడంలో తీవ్ర వైఫల్యం చెందడం. గ్రూపు రాజకీయాలు తారస్థాయిలో చేరినప్పటికీ వాటిని ఏకత్రాటిపైకి తెవడంలో ఘోర వైఫల్యం.జగన్ 175 స్థానాల్లో విజయంకావాలి అని ఊదరగొట్టుతుంటే ఇక్కడ మాత్రం ఫ్యాన్ కకలావికల మైంది. బ్యాలెట్ ఓట్లలో కూడా కమలం జోష్ మామూలుగా లేదు.. అన్ని విధాలా నియోజకవర్గంలో వెనకబడి ఫ్యాన్ పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు. మెత్తం మీద అనపర్తి నియోజక వర్గంలో వైసీపీ పరిస్థితి దారుణంగా ఉందన్న చర్చ సాగుతుంది..దీనికి పై సూర్య క్షేత్ర స్థాయిలో కధనం...


అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి



# అనపర్తిలో ఫ్యాన్‌కు.. ఎదురుగాలి..!

- కకలా వికలమువుతున్న ఫ్యాన్..గ్రామ స్థాయి నుంచి ప్రచారంలో వెనుకబాటు
- వారం రోజుల నుంచి పెరిగిన కమల వికాసం
- మెక్కుబడిగానే నియోజకవర్గంలో వైసిపీ అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పర్యటన
- టిడిపి జనసేన బిజేపి కూటమిలో భారీగా చేరికలు
- అవినీతి మరకలు చేరుపు కోవడంలో వైసిపీ అభ్యర్థి తీవ్ర వైఫల్యం.. అనపర్తిలో కమలం జోష్


## తెలుగు తమ్ముళ్లతో.. కాషాయం రెపరెపలు





అనపర్తి నియోజకవర్గంలో అధికార వైసిపి స్పీడు తగ్గినట్లుగా కనిపిస్తోంది. నియోజకవర్గ ప్రజలందరూ కమలం వైపు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయకేతనం ఎగరవేయడం ఖాయమన్నట్లుగా తెలుస్తుంది. ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి టిక్కెట్టు దక్కకూడదని వైసిపి చేసిన ప్రయత్నాలు విఫలం కావడం ఆ విషయాలు ప్రజలందరూ గ్రహించడం,స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కార్యకర్తలను, నాయకులను పట్టించుకోకపోవడం, అధికార యంత్రాంగంపై పట్టు సాధించలేకపోవడం, పోరాడి నిధులు తేలేకపోవడం, జగనన్న ఇళ్ల స్థలాల్లో కోట్ల రూపాయలు స్వాహా చేశారన్న ఆరోపణలను ఖండించలేని పరిస్థితి ఇటువంటి అనేక అంశాలు ఇప్పుడు వైసీపీకి మింగుడు పడడం లేదు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాత్రం కూటమి నాయకుల సూచనల మేరకు పార్టీ మారినప్పటికీ

- మిగతా 2 లో..



# రూ.400 నుంచి రూ.500కోట్లు గుట్టుగా నగదు పంపిణీ..?



2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకోవడంతో ఆయా రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు, తాయిలాలు ఇచ్చి తమవైపు తిప్పకునేందుకు దృష్టి సారించాయి. పంచాయితీ, మున్సిపల్ వార్డులవారీగా నగదు పంపకానికీ ఏర్పాట్లకు సిద్ధం చేసుకుంటుండగా... కొన్ని నియోజకవర్గాల్లో బుధవారం నుంచే ప్రారంభించి సగం నియోజకవర్గంలో ఓటుకు రూ.3,000 అధికార వైసీపీ అందించింది. కొన్ని నియోజకవర్గాల్లో 5 ఓట్లు ఉన్న ఇల్లుకి యాభై వేలు పంపిస్తున్నారట అధికార పార్టీ సిట్టింగ్ మంత్రులు. ఓటర్లను మార్చి తమకు అనుకూలంగా ఓటు వేయించుకునేందుకు చేసే నగదు, మద్యం, ఉచితాల పంపిణీపై ఎన్నికల సంఘం ఎన్నిసార్లు వారించినా రాజకీయ పార్టీలు ఖాతరు చేయడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఎన్నో వస్తున్నాయి. తిరిగి అధికారంలోకి రావాలని ప్రధాన పార్టీలు డబ్బుతో ఓటర్లను కొనుగోళ్ళు చేస్తున్నాయి. అయితే గట్టి నిఘా ఏర్పాటు చేసామని, సీ-విజిల్ యాప్‌తో అక్రమాలకు చెక్ పెడతామని చెబుతున్న ఎన్నికల అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారా అని ప్రశ్నిస్తున్నారు కొందరు ఓటర్లు.. అధికార వైసీపీ, విపక్ష కూటమికి జీవన్మరణ సమస్య కావడంతో ఉభయ పార్టీల తరపున బరిలో ఉన్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ నగదు వర్షం కురిపిస్తున్న తీరుపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- ఇరు పార్టీలు బిజీ బిజీ
- అధికార వైసీపీ ఓటుకు రూ.3 వేలు
- కూటమి రూ.2 వేలు
- ఒక్కో పంచాయితీకి రూ.25 నుంచి రూ.30 లక్షల వరకు కేటాయింపులు
- పట్టణ ప్రాంతాల్లో వార్డుకు పాతిక లక్షలు
- ఓట్ల బేరసారాలు
- పెద్దల నియోజకవర్గాల్లో ఓటర్లకు నోట్ల వర్షం
- గట్టి నిఘా ఎక్కడ.. ?

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల వ్యాప్తంగా ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకుంది. ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకోవడంతో ఆయా రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు, తాయిలాలు ఇచ్చి తమవైపు తిప్పుకునేందుకు దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, నగర వార్డులవారీగా నగదు పంపకానికి సంబంధించిన ఏర్పాట్లను సిద్దం చేసుకుంటూ కొన్ని నియోజకవర్గాలో బుధవారం నుంచే ప్రారంభించారు. గ్రామస్థాయిలో పంచాయితీకి పాతిక లక్షల నుంచి 30 లక్షల వరకు చేరవేసి, ఓటర్లకు ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు వేల వరకు పంపిణీ జరుపుతున్నారు. అదేవిధంగా పట్టణ, నగర ప్రాంతాల్లో వార్డు, డివిజన్ వారీగా నగదు పంపిణీకి సంబంధించి ముమ్మరంగా బూత్ కమిటీలతో ఏర్పాట్లు చేసేశారు. సాధారణంగా ఎన్నికల నిబంధనల మేరకు ఒక వ్యక్తి 50 వేల రూపాయలకు మించి తీసుకెళ్ళకూడదు. ఒకవేళ తీసుకెళ్ళినా అందుకు సంబంధించిన రశీదులు తప్పనిసరిగా ఉండాలి. దీంతో ఆయా పార్టీలనాయకులు కొత్త కొత్త మార్గాల ద్వారా నగదు పంపిణీకి ఏర్పాట్లు చేసేశారు. ఇందులో భాగంగా ఒక్కో పంచాయితీకి 20 నుంచి 25 మందిని ముందుగా అనుకున్న ప్రకారం ఒకచోటకి రమ్మని చెప్పి, అక్కడ ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున నగదు ఇచ్చి వారివారి ప్రాంతాలలో గల ఓటర్లకు చేరవేయాలని సూచించడం జరుగుతోంది. ఇందుకు నగదు తీసుకెళ్ళిన వ్యక్తి ఆ గ్రామంలో గల ఓటర్లకు చేరవేశారా లేదా అనేది నిర్ధారించుకోవడానికి ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తమకు ముఖ్యమైన, నమ్మకమైనవారిని ఆయా రాజకీయపార్టీలు ఎంపిక చేసుకొని, నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. కాకినాడ జిల్లాకు సంబంధించి కాకినాడ ఎంపీతోపాటు ఏడు

- మిగతా 2 లో..

# నియోజకవర్గ సంక్షేమమే నా లక్ష్యం

### ప్రభంజనంగా జగ్గిరెడ్డి ప్రచారం..జననీరాజనాలతో బ్రహ్మరథం





**కొత్తపేట,మేజర్ న్యూస్:**నియోజకవర్గ సంక్షేమమే ఆయన లక్ష్యం..అభివృద్ధి ఆయన ధ్యేయం..నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామానికి వెళ్లిన జగ్గిరెడ్డి ప్రచార యాత్ర జననీరాజనాలతో ప్రభంజనం సృష్టిస్తుంది.సంక్షేమ పథకాలను మా ఇంటి వద్దకే అందించిన జగనన్నకే మా మద్దతు అంటూ పెద్ద ఎత్తున జగ్గిరెడ్డికి ఆదరణ లభిస్తుంది.భారీ పూల గజమాలలతో ఆయన అభిమానులు ఘన స్వాగతం పలికారు.కొత్తపేట గ్రామంలో చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగింది.మే 13 న జరగనున్న ఎన్నికలలో బ్యాలెట్ నందు 3 వ నెంబర్ బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా రాపాక వరప్రసాదరావు ని అఖండ మెజారిటీతో గెలిపించాలని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ప్రజలను అభ్యర్ధించారు.మంచి చేసిన వారిని గుర్తుపెట్టుకొని వారి మంచిని తప్పకుండా మేము కోరుకుంటామని, సంక్షేమ పథకాలు అన్ని గ్రామ సచివాలయ,వాలంటీర్ వ్యవస్థ ద్వారా మా ఇంటి వద్దకే పంపిన జగనన్నకే మా మద్దతు తెలుపుతామని ప్రజలు తేల్చి చెప్తున్నారు.

# కూటమిని నమ్మరు

- కూటమి ఓటేస్తే అన్ని ముగింపే - 14 ఏళ్లు సిఎం గా నువ్వు సాధించిందేమిటి
- బాబు జీవితమంతా కుట్రలు, వెన్నుపోట్లే - మహిళల అభ్యున్నతే లక్ష్యంగా జగన్ పాలన
- 2.70 లక్షల కోట్లు నేరుగా అర్హుల ఖాతాల్లోకి
- తూరంగి ర్యాలీలో ఎమ్మెల్యే కన్నబాబుని సన్మానించిన పంపన రామకృష్ణ



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నబాబు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా తూరంగి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ర్యాలీ ఘనంగా జరిగింది. ప్రజలు, మహిళలు, అభిమానులు, కార్యకర్తలు అశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుని పద్మశాలీ చేనేత రాష్ట్ర నాయకుడు పంపన రామకృష్ణ ఘనంగా సన్మానించారు. తమ ప్రాంతంలోకి రాగానే మంగళహారతులతో కన్నబాబుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పంపన రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవలో తన మార్క్ చూపించిన మన కన్నబాబుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అలాగే బీసీలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టిన జగన్మోహనరెడ్డిని మళ్లీ సీఎంని చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ఇంతటి అశేషమైన జన సందోహాన్ని చూసి జగన్, నేను ప్రజలకు చేసిన అభివృద్ధి, పడ్డ కష్టానికి మీరు ఇచ్చిన 100 శాతం మార్కులుగా చేప్పుకోచ్చారు. సీఎం జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలే తమకు శ్రీ రామరక్ష అని తెలిపారు. తూరంగి గ్రామానికి కోట్ల రూపాయల వ్యయంచేసి మంచినీటి సదుపాయాలు కల్పించామని, ప్రజుల అవసరాలు తీర్చడానికి వాటర్ ట్యాంకు నిర్మించి దశాబ్దాల నీటి సమస్యను పరిష్కరించామని తెలిపారు. ఇంకా అంతర్గత రహదారులు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు పెద్ద ఎత్తున నిర్మించామని అన్నారు. ఇలా ఎన్నో ప్రజాపయోగ కార్యక్రమాలు తన నియోజకవర్గ పరిధిలో నిర్వహించామని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో దేవాలయాలు, కమ్యునిటీ హాళ్లు, పార్కులు, బ్రిడ్జిల నిర్మాణాలు కూడా జరిపామని తెలిపారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కూటమిని ప్రజలు నమ్మరని తెల్చి చేప్పారు.మండుటెండలను సైతం లెక్క చేయకుండా అశేష ప్రజలు తరలిరాగా ర్యాలీ కాకినాడ రూరల్ గ్రామ పురవీధుల్లో సాగింది.


## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **PONNADA VENKATA SATISH KUMAR**
**T.T.R.Nagar, Mummidivaram (M),**
**Dr. B.R.Ambedkar Konaseema Dist.**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **43-MUMMIDIVARAM, Andhra Pradesh**

I, **PONNADA VENKATA SATISH KUMAR** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S. No. | Name of the court | Case No. and dated | Status of case(s) | Section of the Acts Converned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Mummidivaram | FIR No. 158/2024 Dated : 19-4-2024 | Pending (FIR state, charge sheet was not filed) | **U.Sec.188 R/w 34 of I.P.C.,** disobedience to order duly promulgated by a public servant |

**(B) Details about cases of conviction for criminal offences**

| S. No. | Name of the court & date(s) of Order(s) | Description of offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1. | Not Applicable | Not Applicable | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/- PONNADA VENKATA SATISH KUMAR**
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
**43-MUMMIDIVARAM**

## గుండెపోటుతో మున్సిపల్ ఉద్యోగి మృతి



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగంలో జీ (వన్) గా విధులు నిర్వర్తిస్తున్న ఈరూగుల వీవీఎస్ ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. గత కొంతకాలంగా వరప్రసాద్ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా ఆయన గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ప్రసాద్ మృతికి మున్సిపల్ కార్యాలయం విషాదంతో నిండుకుంది. ఆయన మృతికి మున్సిపల్ కమిషనర్ జె రామారావుతో పాటు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

## చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేసిన ఆర్వో సీతారామారావు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి ఎస్ఎస్‌టి టీమ్స్ మెంబర్ 7, 6, 9 చెక్‌పోస్టులను గురువారం ఆర్వో సీతారామారావు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెదబ్రహ్మదేవం, ఉండూరు, వడ్లమూరు చెక్‌పోస్టులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గురువారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో 49మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్వో తెలిపారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్‌లో 1666 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి సీతారామారావు పేర్కొన్నారు.



# మచ్చలేని మనిషి టీ టైం ఉదయ్

### గాజు గ్లాసు గుర్తు పై ఓటేద్దాం
### జనసేన కాకినాడ ఎంపి గా రెండు లక్షలు
### పైగా మెజార్టీ రప్పిందాం
### గుడ్ మార్నింగ్ జనసేనలో మధు
### వీరేష్ విసృత ప్రచారం

**తుని,మేజర్‌న్యూస్ :** స్వతహాగా టీ అమ్మే వ్యాపారి..టీ టైంతో దేశ వ్యాప్తంగా వేలమంది యువతకు ఉపాధి కల్పించిన ఉపాధి సృష్టికర్త...అటువంటి మచ్చలేని టీటైం ఉదయ్‌ని గెలిపిస్తే కాకినాడ జిల్లా రూపురేఖలను మార్చేజనసైవకుడిగా పనిచేస్తాడు... విదేశాల్లోఆస్తులుఉన్నవ్యక్తిసునీల్‌తిరిగి విదేశాలకే పోతాడు..మీకు అన్ని వేళలా మీ ఇంటి పెద్ద కొడుకులా మీ కష్టాలు చూసే మంచి వ్యక్తి మచ్చలేని టీటైం ఉదయ్‌ని రెండు లక్షల పైచిలుకుతో ఆఖండ మెజార్టీ ఇవ్వాలని తొండంగి మండలంలోని మత్స్యకారుల పేటలో గురువారం గుడ్ మార్నింగ్ జనసేన ను కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు మధు వీరేష్ ,ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి నల్లాల రామకృష్ణ లు విస్తృత పఅరచారం నిర్వహించారు .ఈ సందర్భం గా మధు వీరేష్ మత్స్యకారులందరికీ టీ అందించి 9 నెంబర్ లో ఉన్న గాజు గ్లాసు గుర్తు కాకినాడ ఎంపి అభ్యర్ధికి, 4 నెంబర్ లో ఉన్న తుని అసెంబ్లీ అభ్యర్ధిని కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆఖండ మెజార్టీ ఇవ్వాలని









కోరారు.వృద్ధులకు రెండు వందల నుంచి పెన్షన్ ను రెండు వేలకు పెంచిన వ్యక్తి చంద్రబాబు అని ఇప్పుడు నెలకి రూ 4000 పెంచి మీకు జూన్ నెల నుంచే ఇస్తారని కూటమి అభ్యర్థులను ఆఖండ మేజారిటీ గెలుపించుకోవాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి, మహిళల కు రూ 1500 ప్రతీనెల , ఉచితంగా మూడు బండల గ్యాస్ ,బస్సులో ప్రయాణం అందిస్తారని... ముఖ్యంగా స్వేచ్ఛ, రక్షణ కల్పంచడం జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ హామీ అని చేప్పారు.మత్స్యకారుల ప్రాంతంలో స్పందన అద్భుతం.ఎదురు వచ్చి తప్పకుండా ఓటేస్తామని బరోసా ఇస్తుండడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున వీరమహిళలు ,జనసైనికలు ,కార్యకర్తలు సొంత ఖర్చులతో వచ్చి ప్రచారం నిర్వహించారు ఉత్సాహంగా..

## సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ జె.నివాస్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సెక్టార్, అసిస్టెంట్ సెక్టార్, రూట్ అధికారులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, ఇతర ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రి పంపిణి, పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఎన్నికల సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ అధికారులు కృషి చేయాలని, పోలింగ్ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించి ఓటింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేటట్లు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రతీ సెక్టార్ అధికారి పరిధిలో దాదాపు 10 నుంచి 12 పోలింగ్ కేంద్రాలు కేటాయించడం జరిగిందని, సెక్టార్ అధికారికి కేటాయించిన అన్ని పోలింగ్ కేంద్రాలను ఎస్‌టిఎఫ్ బృందాలతో కలసి తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు స్థానిక బిఎల్‌ఓలతో సమన్వయం చేసుకుని షామియానా, కుర్చీలు, పోలింగ్ సిబ్బందికి భోజనం ఇతర ఏర్పాట్లు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పనిచేసి పోలింగ్ సామాగ్రిని సక్రమంగా పంపిణీ చేయాలనికలెక్టర్‌తెలిపారు.అనంతరం పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి ఆర్డీఓ కార్యాలయంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు సదుపాయాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లూథరన్ పాఠశాలలో జరుగుతున్న ఓపిఓల శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించి పోలింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహనను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ ఆర్వోని అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్వో జె.సీతారామారావు, ఏఇఆర్వోలు, పాల్గొన్నారు.

## అనపర్తిలో ఫ్యాన్‌కు... ఎదురుగాలి..!

1పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు రామకృష్ణారెడ్డి వెన్నింటే ఉంటూ ఆయన గెలుపుకు కృషి చేస్తున్నారంటంలో ఏమాత్రం సందేహం లేదు. అనపర్తి అసెంబ్లీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి విజయానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభంజనం, నారా చంద్రబాబు నాయుడు అనుభవ సుపరిపాలన, పవన్ కళ్యాణ్ సపోర్టుతో విజయకేతనం ఎగరవేయడానికి అడుగులు వేస్తున్నాయి. వైసీపీ గెలుపుకి ఎలాంటి సానుకూలత కనబడటం లేదనే చెప్పవచ్చు. 2019 ఎన్నికల్లో పదేళ్లపాటు జగన్ ఓదార్పు యాత్ర, ఒక పక్క విజయమ్మ, మరో పక్క షర్మిల పదేళ్లపాటు పోరాటం చేస్తున్న కుటుంబాన్ని చూసిన ప్రజలు రాజశేఖర్ రెడ్డి తనయుడికి ఒక ఛాన్స్ ఇద్దామని ఆలోచనలోను, అనపర్తి వైసీపీలో అభ్యర్థిగా ఉన్న డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి కి వ్యక్తిగతంగా కేడర్ పరంగా సపోర్ట్ లేనప్పటికీ వైయస్సార్ పై అభిమానంతోను జగన్ పైన ఉన్న సానుభూతితోను, గతంలో ఓటమి చెందిన సానుభూతితోను 2019 ఎన్నికలు నల్లేరు పైన నడకల 55,207 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అప్పట్లో అనపర్తిలో బాగా పట్టున్న ఒక యువనేత కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కీలక పాత్ర పోషించాడు. అధికారం చేపట్టిన తర్వాత ఆ యువనేతని పక్కన పెట్టి, బంధు వర్గాన్ని ఆదరించి, అక్కున చేర్చుకుని, అందరం ఎక్కించారని అది చాలా దారుణమైన చర్యని అనేక విమర్శలు వచ్చాయి.

వైసీపీలో అధికారం చూసి చుట్టూ చేరిన నాయకుల తప్ప పూర్తి స్థాయిలో కేడర్ ఉన్న నాయకులు ఎవరు లేరు. ఇప్పుడు మిత్రపక్షాలు అన్ని ఏకమై భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన ఇవన్నీ ప్రతిపక్ష పార్టీలుగా ఒక్కటే నిలిచి అధికార వైసీపీని ఎదుర్కోవడానికి సమయార్థమవుతున్నాయి. అటుపక్కయుద్ధ బేరి మోగిస్తున్న ప్రతిపక్షాలు ఇటుపక్క నాయకత్వ లేమి తో బాధపడుతున్న వైసిపి. రానున్న ఎన్నికల్లో ప్రజలు కమలాన్నే అందలం ఎక్కిస్తారని తెలుస్తుంది.

## రూ.400 నుంచి రూ.500 కోట్లు గుట్టుగా..
# నగదు పంపిణీ.. ?

1పేజి తరువాయి

అసెంబ్లీ స్థానాలకు, అదేవిధంగా తూర్పుగోదావరి, అంబేద్కర్, కోనసీమ జిల్లాల కు ఒక్కొక్క ఎంపీతో పాటు ఏడేడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఒక్కో నియోజక వర్గంలో రెండు లక్షల ముప్పై వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయి. అంటే రెండు లక్షల ముప్పై వేల ఓటర్లు, ఒక్కొక్క ఓటుకు 3000 అనుకున్నా ఒక్కొక్క నియోజక వర్గానికి 1,50,000 ఓట్లు లెక్క వేసుకున్నా 45 కోట్ల రూపాయలు ఖర్చు. ఇలా ఏడు నియోజకవర్గాల్లో 315 కోట్లు ప్రజలకు నగదు పంపిణీ జరిగే అవకాశం ఉందని చెప్పవచ్చు. ఇలా అధికార, ప్రతిపక్ష పార్టీలు డబ్బు పంపకం మొత్తం కలుపుకుంటే తక్కువలో తక్కువ రూ.400 నుంచి 500 కోట్ల రూపాయలు పంపకాలు జరిగే అవకాశం ఉందనేది వాస్తవం..

# బూటకపు హామీలు ఇస్తున్న భరత్

-"బహిష్కరణలు మొదలుపెడితే ఖాళీ కాబోయేది భరత్ శిబిరమే"
-రౌడీషీటర్లకు, సెటిల్మెంట్ల బ్యాచ్కు
ఆయన ఆశ్రయం కల్పించింది వాస్తవం కాదా..?
-' అభివృద్ధి ముసుగేంటో మొన్నటి వర్షానికి ప్రజలు గమనించారు.
-పవన్‌ను దూషించిన భరత్కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి
-జనసేన అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుశ్రీ సత్యనారాయణ




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం అభివృద్ధి పేరిట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చినవన్నీ బూటకపు హామీలని జనసేన రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) ఆరోపించారు. స్థానిక సాయికృష్ణా థియేటర్లోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు జనసేన నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్ ఇచ్చిన మేనిఫెస్టోలో తొలి అంశంగా తనను మళ్లీ గెలిపిస్తే నగరంలో రౌడీషీటర్లకు నగర బహిష్కరణ విధింపజేసి శాంతి భద్రతలను కాపాడతానని హామీ ఇచ్చారన్నారు. ఈ హామీ ఇచ్చే ముందు భరత్ బహుశా తన చుట్టూ ఉన్న భజన బృందాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకుని ఉండకపోవచ్చున్నారు. భరత్ అతి సన్నిహితుడిగా ఉన్న నగర యువజన విభాగం అధ్యక్షునిగా పేర్కొనబడుతున్న పీతా రామకృష్ణపై స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్లో 2008 నుండి రౌడీ షీట్ ఉన్న సంగతి, పలు హత్యాయత్నం కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైన సంగతి తెలియకుండా ఉందా అని ప్రశ్నించారు. తానే స్వయంగా రౌడీ షీటర్లను పోషిస్తూ తనను గెలిపిస్తే నగర బహిష్కరణ చేయిస్తానంటూ ఇచ్చిన హామీని ఆయన నిజాయితీగా అమలు చేస్తే ఆయన శిబిరంలోని పలువురు రౌడీ షీటర్లు, సెటిల్మెంట్ బ్యాచ్లు ఖాళీ అయిపోతాయన్నారు. ఆయన కార్యాలయం బోసిగా మిగులుతుందన్నారు. ఇక క్రీడల పరంగా ఇచ్చిన హామీలను చూస్తే గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన శంకుస్థాపనలకు సంబంధించి కనీసం పనులే మొదలుకాని పరిస్థితి నగరంలో ఉందని, సుబ్రహ్మణ్య మైదానంలో స్థానిక యువకులు క్రికెట్ ఆడుకునేవారని స్థలంలో చేసిన నిర్మాణాలతో ప్రస్తుతం ఆ సౌకర్యం యువతకు కరువై గంజాయి వేదికగా మారిందన్నారు. ఇక మహిళలకు ఎంపవర్ మెంట్ పేరిట చేసిన వాగ్దానాన్ని పరిశీలిస్తే మహిళా లోకం నవ్వుకునే పరిస్థితి కన్పిస్తోందన్నారు. అయిదేళ్లు ఎంపీగా ఉన్న సమయంలో కనీసం ఒక పరిశ్రమ కోసం కూడా ఆలోచన చేయని భరత్ రామ్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే రెండు, మూడు ఐటీ కంపెనీలను స్థానికంగా ఏర్పాటుచేస్తానని వాగ్దానం చేయడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. ఉన్న ఏపీ పేపర్ మిల్లులోనే కార్మిక వ్యతిరేక కార్యకలాపాలను యాజమాన్యంతో కుమ్మక్కై సాగిస్తున్న సంగతి ప్రజలకు తెలియనిది కాదన్నారు. ఇంకా ఇటీవల కాలంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై, ఆయన వ్యక్తిగత జీవితంపై పలుమార్లు ఆరోపణలు చేసిన మార్గాని భరత రామ్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జనసైనికులు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ప్రతీ ఒక్కరూ బీజేపీ ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ఓట్లు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జూన్ 4 తరువాత మార్గాని భరత్ రాం ప్రజలు రాజకీయ బహిష్కరణ శిక్ష విధించడం ఖాయమన్నారు.

## బిజెపి పాలనలో ప్రజాస్వామ్య లౌకిక వాదులకు తీవ్ర ఇబ్బందులు



**కూనవరం, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కూనవరంలో సిపిఎం శాసనసభ లోకసభ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం నాడు జరిగిన సభలో సీతారామ ప్రసంగిస్తూ నేడు భారతదేశంలో బిజెపి పాలనలో ప్రజాస్వామ్య లౌకిక వాదులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని ప్రశ్నించే గొంతులను శిక్షిస్తున్నాయని అనేకమంది గత ఏడు సంవత్సరాలుగా జైల్లో మగ్గుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరలా బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ రద్దుచేసి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు . భారతదేశ సంపదలో 70 శాతం సంపద 22 మంది వ్యక్తుల దగ్గర ఉందని ఏచూరి తెలిపారు దారులకు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని ఏదైనా రైతు ఒక లక్ష రూపాయలు అప్పు ఉంటే అతన్ని శిక్షించి ఆత్మహత్య చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. దేశంలో కులాల మధ్యన మతాల మధ్యన విద్వేషాలు రెచ్చగొట్టి హిందూ ఓట్లు సంపాదించి అధికారం చలాయించాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో బిజెపి అధికారం రాకుండా శక్తులు ప్రజాస్వామ్యవాదులు ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే పేద ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిందని 42% పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారని వారికి ఉద్యోగం కల్పించకుండా మత రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

. పెట్టుబడిదారుల నుండి భారీ మొత్తంలో ఎలక్ట్రాన్ బాండ్స్ సేకరించారని అన్నారు మోడీ మాట వినని వారిని ఈ డి సిబిఐ ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి నిదర్శమని ఆయన తెలిపారు తర్వాత మాట్లాడిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్య తరుణంలో ఎర్రజెండా అభ్యర్థులు అసెంబ్లీలో రావలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రలోభాలకు లోను కాకుండా ఎర్రజెండా అభ్యర్థులైన లోతారామారావు అప్పలనర్సకి ఓటు వేసి గెలిపించాలని కూనవరానికి ఎంతో చరిత్ర ఉందని ఎర్రజెండా పుట్టిన గడ్డని ఎర్రజెండాని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు చతిస్గడ్ మాజీ మంత్రి శాసనసభ్యులు కొవ్వాసి లక్మ మాట్లాడుతూ దేశంలోనే పెద్ద అబద్దాలకోరు మోడీ అని దేశం మతసామరస్యాన్ని దెబ్బ తీసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మీ శ్రీనివాసరావు సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి వెంకట్ మంతెన సీతారాం వై వి రావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అధ్యక్షత వహించారు.


**Format C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **GOLLAPALLI SURYA RAO, EX-M.L.A., S/o (late) APPA RAO, D.No. 7-28/1, RAVULAPALEM (V), (M), Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **45-RAZOLE (SC) Andhra Pradesh**

**I, GOLLAPALLI SURYA RAO** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S. No. | Name of the court | Case No. and dated | Status of case(s) | Section of the Acts Converned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Razole | Crime No 251/2020 PS Razole | Case is under investigation | **Sec 188, 269, 270, 271 r/w 34 IPC Sec 2,3,4 APEDCRA 2020** Disobedience to an order lawfully promulgated by a public servant, Negligent act likely to spread infection of disease dangerous to life. Malignant behavior which is likely to transmit life-threatening disease infection. |
| 2 | JFCM Razole | Crime No 78/2022 PS Malikipuram | Case is under investigation | **Sec.341, 143, 290 r/w 109 IPC** Unlawful assembly, wrongful restraint and public nuisance |

**(B) Details about cases of conviction for criminal offences**

| S. No. | Name of the court & date(s) of Order(s) | Description of offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/- GOLLAPALLI SURYA RAO**
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
**45-RAZOLE**

## ఘనంగా గోపాలకృష్ణ గోఖలే జయంతి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే స్వాతంత్ర సమరయోధుడైన గోపాలకృష్ణ గోఖలే భారతీయులలో జాతీయభావాన్ని పెంపొందించడానికి విశేష కృషి చేశారని అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గోపాలకృష్ణ గోఖలే జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1866 మే 9న జన్మించిన గోపాలకృష్ణ భారత శాసనమండలి సభ్యునిగా పనిచేశారని అన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించడం వలన ఆంగ్లంలో నిష్ణాతుడయ్యారని అన్నారు. ఆయన సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ప్రారంభించారని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధరలను పెంచి ప్రజల సొమ్మును దోచుకొన్న వైసీపీ ప్రభుత్వం





### - కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : ధరలను విపరీతంగా పెంచి ప్రజల సొమ్మును దోచుకున్న వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాష్ట్రంలో మార్పు ఖాయం కూటమి గెలుపు తథ్యమని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండబాబు గురువారం స్థానిక 8వ డివిజన్ నందు పర్యటించి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగర అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అక్రమ సంపాదినే ధ్యేయంగా ఎమ్మెల్యే ద్వారంపూండి పాలన సాగించాడని, ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాలు చేయడమే పనిగా ద్వారంపూడి పాలన సాగించాడని, వైకాపా పాలనంతా అవినీతి మయమని, ఇసుక, మద్యం, గనులు, భూములు, మట్టి ఇలా ప్రతి దానిలో అవినీతికి పాల్పడ్డారని, వ్యవస్థలను నాశనం చేస్తూ ప్రతి రంగాన్ని సర్వనాశనం చేసారని, అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపి పేద ప్రజల జీవితాలను గుల్ల చేశారని, నగర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి గుర్తుకే ఓటు వేసి తనను, గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కేతా శ్రీనివాసరావు, సంగిశెట్టి అశోక్, డివిజన్ నాయకులు సికోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, సీకోటి చక్రరావు, బడే సత్యారావు, చొక్కా బాబురావు, తాళ్లూరి కామేష్, శీలం శ్రీనివాస్, పప్పు సూర్యనారాయణ, నక్కా మణికంఠ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు 14వ తేదీ సెలవు మంజూరు చేయాలి

**- ఎపీఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి**

**తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులలో ఉన్న అందరి ఉద్యోగులకు 14.05.2024వ తేదీన ప్రత్యేకమైన సాధారణ సెలవు మంజూరు చేయవలసిందిగా ఎపీఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు కోరారు. ఎందుకంటే పీవో, ఏపీవో మరియు వోపీవో లు అందరు 12.05.2024 తారీకున ఉదయం తమకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గ పంపిణీ కేంద్రాలకు వెళ్లి అక్కడ బియు, సియు, వివిప్యాట్ లను మరియు ఎన్నికల సామాగ్రిలను తీసుకొని సాయంకాలమునకు పోలింగ్ స్టేషన్‌కు చేరుకొని తరువాతిరోజు 13.05.2024 ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరుకు పోలింగ్ నిర్వహించి తరువాత రాత్రి ఎన్నికల సామాగ్రిలను మరియు బియు, సియు, వివిప్యాట్ లను జిల్లా కేంద్రాలలో అప్పగించేవరుకు అందరు (పీవో, ఏపీవో మరియు వోపీవో లు) పోలింగ్ అధికారులు భాధ్యతగా ఉండాలి కావున వారికి 14.05.2024 ప్రత్యేకమైన సాధారణ సెలవు మంజూరు చేయవలసిందిగా కోరుచున్నామని తెలియజేశారు. ఈ సమావేశానికి, జిల్లా కార్యదర్శి పేపకయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, సహా అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు,సరేళ్ళచంద్రరావు, కే.వి.ఎన్.వి.ప్రసాద్, పి.పాండురంగారావు, కోశాధికారి వై.పద్మమీనాక్షి, సంయుక్త కార్యదర్శివిన్.ఎం.కే.జి.ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, ఎన్.వీరబాబు, బి.శ్రీనివాసరావు, సంయుక్తకార్యదర్శి (మహిళా) వి.కమల, మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్ సుజాత మరియు కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ర్యాలీ అంకంపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలీ అంకంపాలెం గ్రామాలలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ నిర్వహించారు. మహిళలు పూలమాలలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసుగు చెందారని, జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని, ఏ గ్రామం వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరు నరసింహారావు, మాజీ సర్పంచ్ పేరిచర్ల పుల్లవరాజు, వర్మ మద్దూరి సుబ్బారావు, మెర్ల వెంకటేశ్వరరావు, బండారు బాబి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **TANGELLA UDAY SRINIVAS D.No. 2-3-14, GEORGE STREET, PITHAPURAM - 533450 KAKINADA DIST (Andhra Pradesh)**

Name of Political Party : **JANASENA PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **06-KAKINADA PARLIAMENT CONSTITUENCY**

**I, TANGELLA UDAY SRINIVAS** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**XI. Name of the Parliamentary Constituency - 6-Kakinada Parliamentary Constituency**
**Name of the Candidate - Tangella Uday Srinivas**

| S.No. | | |
|---|---|---|
| 1 | Criminal antecedents | |
| | a. Nature of Offences<br>b. Case Number<br>c. Name of Court<br>d. Whether Charges are framed or not (Yes or No)<br>e. date of conviction if any<br>f. Details of punishment undergone, if any<br>g. Any other information required to be given. | 1. Sec 406 of IPC Alleged dispute between franchise and landlord<br>**F.I.R. No - 0163/2023,** Gomithin Nagar PS, Lucknow, Uttar Pradesh<br>Framing of charges and pendency of case not known |
| 2 | The reasons for the selection of the candiadate section shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and more "winniability" at the polls (not more than 100 words) | |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | |

**Sd/- TANGELLA UDAY SRINIVAS**
**JANASENA PARTY**
**06 - KAKINADA PARLIAMENT CONSTITUENCY**



## Format C-1

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **VASAMSETTI SUBASH, S/o Satyam, D.No.32-7-2, Lalitha Nagar, Ramachandrapuram (T) & (M), Dr.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT -533255**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **42-RAMACHANDRAPURAM**

**I, VASAMSETTI SUBASH** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S.No. | Name of the Court | Case No. & Date | Status of Case(s) | Section of the Acts Covered & Brief description of Offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | C.R. No. 65/2019 C.C.No. Not Known | Closed | U/s-110(e) keeping habitual criminal under control when there is possibility of repetition. |
| 2 | II AJFCM, Amalapuram | Cr.No.138/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152, 332, 336.. 427, 188, 353 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 3 | II AJFCM, Amalapuram | Cr.No.139/2022 C.C.No. Not Known | Pending | u/s 307, 143, 144, 147, 148, 151, 152,332, 336, 427, 188, 353, 324, 435 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder unlawful assembly and others. |
| 4 | II AJFCM, Amalapuram | Cr.No.140/2022 C.C.No. Not Known | Pending | u/s 341, 143, 144, 147, 148, 151, 336, 435, 186 r/w 149 IPC and Sec 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Wrongful restraint, unlawful assembly and others. |
| 5 | II AJFCM, Amalapuram | Cr.No.141/2022 C.C.No. Not Known | Pending | u/s 307,143, 144, 1417, 148, 452, 436, 435, 188 r/w 149 IPC and Ser: 3 & 4 of PDPP Act and Sec 32 of AP Police Act Attempt to murder, unlawful assembly and others. |
| 6 | PDM AJFCM, Amalapuram | Cr.No.126/2022 C.C.No. 1651/22 | Pending | U/s 143, 144, 147, 148, 151, 152, 155, 452, 436, 353, 332, 427, 188, 307, 120-8, 109 R/W 149 IPC, 364 OF PDPP ACT, SEC 3(2)(V), 3(2)(VA) OF SC ST POA Act, amended AS 1 OF 2016 and 128/2022 U/S 436, 143, 144, 147,148, 188, 353, 452, 151, r/W 149 IPC & SEC. 32 of AP Police Act of Amalapuram Taluq PS Unlawful assembly and others |
| 7 | PDM AJFCM, Amalapuram | Cr.No.127/2022 C.C.No. 1652/ 2022 | Pending | U/s 143, 144, 147, 148, 188, 452, 151,436, 307 109, 120(B) R/W 149 IPC AND SEC 32 AP POLICE ACT AND SEC 3(2)(V), 3(2)(VA) of SC ST POA Act, amended AS 1 OF 2016 of Amalapuram Taluq PS. Unlawful assembly and others |
| 8 | PDM AJFCM, Amalapuram | Cr.No.38/2017 C.C.No.541/ 2018 | Pending | U/s 324,r/w.34 IPC Voluntarily causing hurt and others |
| 9 | AJFCM, Amalapuram | Cr.No.132/2015 C.C.No. Not Known | Pending | U/s 384,r/w.511 IPC&U/s 170,420, r/ w.34 IPC, & section 2(i) of prevention of Insult to National Honour Act1971,& section.177/9,of MV Act, Extortion and others |
| 10 | AJFCM, Amalapuram | Cr.No.49/2015 C.C.No. Not Known | Pending | U/s 341, 353,56,r/w.149 IPC, 114,115, r/ w 109 IPC Wrongful restraint and others |
| 11 | AJFCM, Amalapuram | Cr.No.9/2010 C.C.No. Not Known | Closed | U/s 353,506,290 r/w 34 IPC, Amalapuram town PS Assault against public servant |
| 12 | AJFCM, Amalapuram | Cr.No.45/2015 C.C.No.12/2018 | Closed | U/s 341,506 (II) r/w 149 IPC Wrongful restraint and others |
| 13 | AJFCM, Amalapuram | Cr.No.46/2015 C.C.No. Not Known | Closed | U/s 309 IPC Attempt to commit suicide |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No. | Name of the Court & Date(s) of Order(s) | Description of Offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/-VASAMSETTI SUBASH**
**TELUGU DESAM PARTY**
**42-RAMACHANDRAPURAM**

## పిఠాపురంలో విస్తృతంగా వంగా గీత ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకోవడంతో పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం తన గెలిపే లక్ష్యంగా ప్రజల్లోకి దూసుకు పోతున్నారు. యు.కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలాలలో సంక్షేమాన్ని చూసి ఓట్లు వేయండి అంటూ ప్రజల వద్దకు వెళుతున్నారు. అలాగే మరోవైపు ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత కుటుంబ సభ్యులు కుమార్తె పావని, అల్లుడు సురేష్ కుమార్ వంగా గీత విజయానికి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. ప్రజల సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథం ఇంటింటా ప్రజలను అభ్యర్థిస్తున్నారు.

## వాసంశెట్టి సుభాష్ కు మద్దతుగా దళిత ఆత్మీయ సమ్మేళనం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గస్థాయి ఎన్డీఏ కూటమి దళిత ఆత్మీయ సమ్మేళనం గురువారం రామచంద్రపురం నియోజకవర్గంలో రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం శ్రీసాయి మాధవానంద ఫంక్షన్ ఆల్ నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి దళితుల పక్షపాతి అని, దళితులకు అండగా తాను ఎప్పుడూ ఉంటానని ,తనను తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించి జరుగుతున్న ఎన్నికల్లో తనకు మరియు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటి హరీష్ మాధుర్ కి సైకిల్ గుర్తుపై తమ ఓటును వేసి గెలిపించవలసిందిగా ఆయన కోరి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రేవు శ్రీను, కడియాల రాఘవన్, పోలిశెట్టి చంద్రశేఖర్, కంచుమర్తి బాబురావు, నారపరెడ్డి బలరాం, కుడుపూడి దినేష్ కుమార్, దళిత సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజమండ్రి సిటీలో వైసీపీ విజయం ఖాయం

-అంతా సైలెంట్ వేవ్..వైఎస్సార్ సీపీపైనే ప్రజల ఆసక్తి
-అభివృద్ధి చూశారు..
గతంలో ఏ నాయకుడూ ఇంతలా చేయలేదు..
-మీడియా సమావేశంలో
వైసీపీ సీనియర్ నేత శివరామ సుబ్రహ్మణ్యం..

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి సిటీ నియోజక వర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం రెపరెపలాడబోతోందని, ప్రజల నాడిని గ్రహించే ఈ విషయం చెబుతున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీకాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. గురువారం నగరంలోని హెటల్ షెల్టాన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిటింగ్ ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పలువురు పార్టీ ప్రముఖులతో కలిసి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో వైసీపీ గెలవడంతో పాటు ఎవరూ ఊహించని మెజారిటీని భరత్ కు ఈ నగర ప్రజలు అందివ్వబోతున్నారని జోస్యం చెప్పారు. రాజమండ్రి అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అమితమైన అభిమానం అని, అందుకే రాష్ట్రంలో ఏ అసెంబ్లీ నియోజకవర్గానికీ కేటాయించనంతగా నిధులు కేటాయించి మన భరత్ ద్వారా అభివృద్ధిని పరుగులు పట్టించారన్నారు. ఆ అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టి జగనన్నకు కానుకగా అందివ్వడానికి ఓటర్లు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని తెలిపారు. నేను పార్టీకి దూరంగా లేనని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సీఎం జగనన్న నాకు ఏ పనైతే అప్పగించారో ఆ పనిని శిరోధార్యంగా భావించి పూర్వపు తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ ప్రచారం, అభ్యర్థుల విజయం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నానని చెప్పారు. సీఎంను పదవులు కోరేందుకు కాదని, పాలనపై అభినందనలు తెలియజేసేందుకే అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ మిధున్ రెడ్డి తన ఇంటికి రావడానికి గల కారణం తనపై అభిమానంతో అన్నారు.



పార్టీ అంటే ఒక కుటుంబం అని, ఒకరికొకరు కలవడాన్ని ఎవరు ఎలా తీసుకున్నా నాకు నష్టం లేదన్నారు. పార్టీ జెండాయే నా అజెండా అన్నారు. ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీ విజయం కోసం పనిచేయడం నాకు చేతకాదని శివరామ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. నేను చెప్పేదొకటి, చేసేదొకటి నాకు అలవాటు లేదన్నారు. రాజమండ్రిలో పలు వార్డుల ఇన్చార్జులు నాతో ఎప్పుడూ టచ్ లోనే ఉంటారని, పార్టీ ప్రచారం, ఎటువంటి చర్యలు తీసుకోవాలో వారికి చెబుతూనే ఉన్నానని తెలిపారు. సీఎం జగనన్న రాజమండ్రి సిటీని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, నన్ను ప్రత్యేకించి శ్రద్ధ తీసుకోమని కోరినట్లు తెలిపారు. అలాగే భరత్ కూడా నాకు చిన్నప్పట్నుంచీ బాగా తెలుసు, మంచి పరిచయం కూడా ఉందని, ఎమ్మెల్యేగా భరత్ గెలవవలసిన అవసరం కూడా చాలా ఉందన్నారు. గతంలో ఏ నాయకుడూ నగరానికి చేయనంత అభివృద్ధి భరత్ చేసి చూపించాడని, ఇటువంటి నేతలే మనకు అవసరమని అన్నారు. కేవలం పార్టీ శ్రేణులకే కాదు ప్రజలకు కూడా వైసీపీని గెలిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో నమ్మకం - విశ్వాసం ఒకవైపు, మోసం-అబద్ధలు మరొక వైపు పోటీ పడుతున్నాయని ఎటువైపు ప్రజలు మొగ్గు చూపిస్తారో వారి విచక్షణకే వదులుతున్నాను అన్నారు. జగనన్న ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడని, చంద్రబాబు మోసాలు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అన్నారు. సీఎం జగన్ సంక్షేమ రాజ్యాన్ని ప్రజలకు అందించారని, జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా భరత్ ను, రాజమండ్రి ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను గెలిపించి మన జననేత జగనన్నకు గిఫ్ట్ గా అందజేయాలని శివరామ సుబ్రహ్మణ్యం కోరారు. నాయకులు కలిస్తేనే ఒకటిగా ఉన్నట్లు, కలవకపోతే గ్రూపులు ఉన్నట్లు కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎవరు ఎక్కడున్నా పార్టీ కోసం ఆలోచిస్తామని, పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూనే ఉంటామన్నారు. నగరాన్ని ఇంతగా అభివృద్ధి చేసిన భరత్ కు ఓటువేసి నగరాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నేను ఏ పార్టీలో ఉన్నా ఒక నిబద్ధతతో, నిజాయితీతో, అంకితభావంతో మనస్ఫూర్తిగా పనిచేస్తానని, ఈర్ష్యా అసూయను నా దరిదాపుల్లోకి కూడా రానివ్వనని మరొక ప్రశ్నకు సమాధానంగా శివరామ సుబ్రహ్మణ్యం తెలిపారు.

**-పార్టీకి ఎవరూ దూరంగా లేరు: ఎంపీ భరత్**

ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎవరూ దూరంగా లేరని, ప్రతీ ఒక్కరూ నిజాయితీగా పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా ఎవరికి వారు పనిచేస్తున్నారని ఎంపీ భరత్ తెలిపారు. శివరామ సుబ్రహ్మణ్యం నాకు అత్యంత ఆప్తులని అన్నారు. నిజాయితీగా పనిచేసే నాయకుడని, ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ ఉన్నతిని కోరుకునే నిబద్ధత గల నాయకులని కొనియాడారు. నేను ఎంపీగా నగరానికి చేసిన ప్రోగ్రెస్ కార్డును ప్రజల ముందు ఉంచి ఓట్లు అడుగుతున్నానని, చేయబోయే అభివృద్ధిని వివరిస్తున్నానని, ప్రజలు కూడా స్వాగతిస్తున్నారని చెప్పారు. గత 2014 ఎన్నికలలో చంద్రబాబు 640 హామీలిచ్చి అధికారంలోకి రాగానే ఒక్కటీ అమలు చేయలేదన్నారు. జగనన్న మేనిఫెస్టోను పవిత్ర మత గ్రంథంగా భావించి ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చారని చెప్పారు. చంద్రబాబు అబద్ధాల బాబు అని, జగనన్న నిజమని..ప్రజలంతా నిజానికే పట్టం కట్టబోతున్నారని ఎంపీ భరత్ తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బీసీ ఉభయ తెలుగు రాష్ట్రాల జేసీసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, నందెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తనయుడు విజయం కోసం తల్లి ప్రచారం

-స్వగ్రామంలో ఇంటింటా ప్రచారం
-విశేషంగా ఆదరిస్తున్న ప్రజలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** పిల్లల విజయం కోసం తల్లి ఆరాట పడటం మానవ సహజం.. అదే కోవలో రాజకీయ రంగంలో తన కొడుకు విజయం కోసం మలి సంధ్య వయసు లోను ఒక తల్లి ప్రచారం చేయడంతో ప్రజలు ఆమె యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారు. అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోసం ఆయన తల్లి నల్లమిల్లి సత్యవతి వారి స్వగ్రామమైన రామవరంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద వయసు అయి ఉండి ఇంటింటికి తిరగలేని పరిస్థితుల్లో కూడా రిక్షా పై కూర్చుని, స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి చిత్రపటాన్ని వెంటపెట్టుకుని తన కుమారుడు రామకృష్ణారెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతటి పెద్ద వయస్సులో కూడా తనేడు విజయం కోసం తల్లి చేస్తున్న ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. అడగడుగునా ఆమెకు ప్రజలు అండగా నిలిచి ఆదరిస్తున్నారు. రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా నా కుమారుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇద్దరకు కమలం గుర్తుపై ఓటు వేసి విజయనందించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ఓటేస్తే ల్యాండ్ టైటిలింగ్ రద్దు

-న్యాయవాది నగేష్




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చెయ్యాలని గత వంద రోజులుగా న్యాయవాదులు ప్రశ్నిస్తున్న ఏ రాజకీయ పక్షాలు స్పందించలేదని, టిడిపి జనసేన బిజెపి కూటమి ముందుకు వచ్చి తామ అధికారం చేపట్టిన వెంటనే ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని చెప్పడం జరిగిందని అందుకు కూటమి పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ఓటు వేయాలని ర్యాలీ నిర్వహిస్తున్నామని న్యాయవాది నగేష్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం కోర్టు నుండి న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గెలిపించాలని, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాద నగేష్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి నీతి ఆయోగ్, సెంట్రల్ గవర్నమెంట్ చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం తెమ్మని చెప్పిందని వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని అన్నారు. ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కవర్ పేజీని వాడుకుని జగన్ లోపల పేజీలన్నీ తమకు నచ్చిన విధంగా రాసుకుని ప్రజలకు అన్యాయం చేస్తోందని ఈ సందర్భంగా నగేష్ అన్నారు. వివిధ నియోజకవర్గాల న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

-కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఉద్ఘాటన
-గోపాలపురం నియోజవర్గంలో ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతోందని ఆ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. గోపాలపురం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ప్రజలకు కరపత్రాలు ఇస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమం అభివృద్ధి గురించి ఓటర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గత వైభవం వస్తుందని చెప్పారు. కేంద్రంలో కూడా ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బడుగుబలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ వల్లే సాధ్యమవుతోందని ఉద్ఘాటించారు. రాజీవ్‌గాంధీ, ఇందిరా గాంధీ వంటి నేతలు ఆ నాడు ప్రవేశపెట్టిన పథకాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఆ నాడు తీసుకువచ్చిన సంస్కరణల వల్ల రాష్ట్ర, దేశ ప్రజలు నేడు వాటి ఫలాలను అనుభవిస్తున్నారని చెప్పారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో కూటమి, వైసీపీ అధికారంలోకి వస్తే అధోగతి పాలవుతోందని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తేనే రాష్ట్ర, దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు,ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహనరావు,వెళగా రామకృష్ణ,బొడా వెంకట్, ఫ్రాన్సిస్, గన్నిన రామారాయుడు, పిట్టా రామారావు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామరాజ్య స్థాపన కూటమితోనే సాధ్యం


- పాటి సంపత్



**ఎటపాక,మేజర్ న్యూస్ :** వైసీపీ అరాచక పాలనతో 30 సంవత్సరాల వెనుకబడిపోయిన రాష్ట్ర అభివృద్ధి జరగబోయే సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడే కూటమి ప్రభుత్వంతోనే రామరాజ్య పాలన, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగు యువత నాయకులు పాటి సంపత్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పిచ్చుకలపాడు గ్రామంలో కూటమి అభ్యర్థులైన అరకు బిజెపి ఎంపీ అభ్యర్థి కొత్తపెల్లి గీత, రంపచోడవరం నియోజవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ తెలుగు యువత నాయకులు పాటి సంపత్ గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాటి సంపత్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలు, పోలవరం నిర్మాణంపూర్తి చేయడం, అమరావతిని రాజధానిగా చేయటం జరుగుతుంది అని ఆయన అన్నారు. నియోజవర్గ అభివృద్ధికి పాటుపడే కూటమి అభ్యర్థులు కొత్తపెల్లి గీత, మిరియాల శిరీష దేవి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాటి సంపత్, ఐటిడిపి చాంపియన్ బాచినేని శ్రీకాంత్, ఎటపాక తొమ్మిదో వార్డ్ నెంబర్ అలవాల వెంకట్రావు, దాడి ప్రవీణ్, దాడి రామకృష్ణ, సగుర్తి ప్రసాద్, దాడి దామోదర్‌రావు, కొత్తురుతి సత్యనారాయణ, కొర్రపాటి సాయి, గజ్జల సాగర్, గుండి రమేష్, నూపా ప్రసాద్, గుండి అర్జున్, పొడియం కృష్ణ, బానోత్ అశోక్ పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

- జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నానాజీని కలిసిన జూనియర్ పవన్, జూనియర్ చంద్రబాబు
- నియోజకవర్గం అంతా జోరుగా గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రచారం



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాగా పోలిన జూనియర్ ఆర్టిస్టులు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. స్థానిక గంగ రాజునగర్ జనసేన పార్టీ కార్యాలయంలో సినీ ఇండస్ట్రీకి చెందిన జూనియర్ చంద్రబాబు, జూనియర్ పవన్ కళ్యాణ్ సందడి చేశారు. నియోజకవర్గం అంతా తిరిగి గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేయాలని జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, పవన్ రావాలి పాలన మారాలని వారన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఇరువురిని అభినందించారు. అలాగే కార్యకర్తలు వీరితో సెల్ఫీలు దిగేందుకు పోటెత్తారు. అచ్చం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను పోలిన డూప్ లాగా ఉండడంతో వీరి పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది.

## మండలంలో రహదారులు, ప్రాజెక్టులు నిర్మిస్తాం

-ఎంపీ అభ్యర్థి గీత



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఎక్కడ రహదారులు కానీ గిరిజన ప్రాంత అభివృద్ధికి కానీ పాటు పడలేదని త్వరలో ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఈ ప్రాంతంలో రహదారులను, ప్రాజెక్టులను, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని చెరుకుంపాలెం నుండి రాజవొమ్మంగి వరకు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. రాజవొమ్మంగి గాంధీ సెంటర్ వద్ద ఆమె మాట్లాడుతూ 2014లో ఎంపీగా ఉన్నప్పుడు తాను అరకు పార్లమెంట్ పరిధిలో రహదారులు, అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇప్పుడు కూటమి అభ్యర్థులుగా అరకు పార్లమెంట్ నుండి కొత్తపల్లి గీత( బిజెపి) రంపచోడవరం నియోజకవర్గం నుండి మిరియాల శిరీష దేవి( టిడిపి) అభ్యర్థులకు బ్యాలెట్ నమూనా లో సీరియల్ సంఖ్యలు3, ఒకటి కమలం గుర్తు, సైకిల్ గుర్తులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సైకో పాలన నిర్వహించారని ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి లేదని ఈ సైకోను ఎలక్షన్లు ఎప్పుడు వస్తాయా ఇంటికి పంపుదామని ప్రజలు సిద్ధంగా ఉన్నారని 13న వచ్చే పోలింగ్ రోజున కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈ రాష్ట్రాన్ని గిరిజన ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆమె పేర్కొన్నారు. మండలంలో పోతురాజు బాబు గండి, అమెరే కు ల రోడ్డు, శాంతినగర్ బ్రిడ్జి,కిర్రాబు ఆనకట్టను పూర్తి చేసి వేలాది మంది రైతులకు ఉపయోగపడేలా చేయడం జరుగుతుందని గీత అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా నరేంద్ర మోడీ మాట ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇప్పుడు ఇచ్చే సంక్షేమ పథకాలు కాక సూపర్ సిక్స్ పథకాలు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి అన్నారు. ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి లకు ప్రజలు పూలదండలతో ముంచెత్తి హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో శివ రామచంద్ర రాజు, పెద్దిరాజు, గణజాల తాతారావు, ముప్పన కేశవ్, గొల్లపూడి రమణి, పెదిరెడ్ల సత్యనారాయణ, మధు, సావిత్రి, మోహన్ కుమార్, రెడ్డి రమణ, జనసేన మూర్తి, బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు,టిడిపి, బిజెపి, జనసేననాయకులు,కార్యకర్తలు,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఓటేస్తే మీ ఆస్తులను జగన్‌కు దోచుకుంటాడు



-అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి

**పెదపూడి, మేజర్ న్యూస్ :** ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా ను గెలిపిస్తే మీ ప్రజల ఆస్తులను జగన్ దోచుకుంటారని అనపర్తి ఉమ్మడి కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెదపూడి మండలంలోని పెద్దాడ లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ రాజనగరం నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎర్రటి ఎండని సహితం ప్రజలు లెక్కచేయకుండా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. అడుగడుగునా హారతులతో మహిళలు నీరాజనం పలికారు. ఈ సంధర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రంలో సంపదను దోచుకున్నాడని, మళ్ళీ వైకాపా కు అవకాశం ఇస్తే ప్రజల ఆస్తులను కాజేయడం ఖాయమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి విజయం సాధిస్తే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. అనపర్తి నియోజకవర్గంను ప్రస్తుత ఎమ్మెల్యే అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. అనపర్తి లో ఈ ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని హామీనిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి ను ఎంపీగా, ఎమ్మెల్యే గా తనను కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైకాపా నుండి టీడీపీలోకి చేరికలు-పెదపూడి మండలం పెద్దాడలో వైఎస్సార్సీపీ నుండి టీడీపీ లోకి సుమారు 30 మంది నాయకులు, కార్యకర్తలు చేరారు. వైకాపా నాయకులు పల్లపాటి వెంకన్న, అప్పారావు, పల్లపాటి ఎర్రోడు, పైడిమాళ్ళ రామకృష్ణ, పి. మోహన్ తదితరులు అనపర్తి ఎన్‌డిఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి రాజానగరం టీడీపీ ఇంచార్జ్‌బొడ్డువెంకటరమణ చౌదరి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పోలీస్ కవాతు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోని జడ్డంగి, రాజవొమ్మంగిలో గురువారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాలు, ఏ ఆర్, ఏపీ ఎస్ పి, సివిల్ సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ల నుండి గ్రామ వీధుల్లో తిరుగుతూ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సన్యాసినాయుడుమాట్లాడుతూ ఈనెల 13న జరుగునున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరగాలనిశాంతియుతంగా జరగటానికి మండల ప్రజలు, అధికారులు రాజకీయ నాయకులు, ప్రజలుసహకరించాలని ఆయనకోరారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు పాటించకపోయిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ



నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ సన్యాసినాయుడు, ఎస్సై టి రఘునాథరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
10 మే 2024


# వైఎస్ఆర్సిపి గెలుపు కొరకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కృషి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైఎస్ఆర్సిపి శాసనసభ సభ్యులు గెలుపు కోసం మరియు మంచి మనిషి నిరుపేదల పక్షాన నిలబడి వారి అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయుచున్న కాకినాడ పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్ గారి గెలుపు కొరకు జిల్లా వ్యాప్తంగా 7 నియోజకవర్గాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లు అంతా కలిసి కృషి చేయాలని ప్రచారం చేస్తూ ఉన్నాం. ఈ ప్రచారంలో భాగంగా కాకినాడ లో సునీల్ టీం మా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయాన్ని సందర్శించి కాకినాడ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులు మరియు ఎంపీ అభ్యర్థి సునీల్ గారి గెలుపు కోసం వీరి యొక్క గెలుపు మాదిగ జాతి మలుపు అనీ అందరూ కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెందాడు చిన్న వేలంగి సత్తిబాబు నందిగా వీరబాబు పాలేటి కృపానందం కొమ్ముకూరు నాగేశ్వరరావు గడ్డం`వి సుధాకర్ రావు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పురుగుల మందు సేవించిన వ్యక్తి మృతి -ఎస్సై రఘునాథరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి గ్రామానికి చెందినవేమగిరి రాజేష్ (31 ) అను వ్యక్తి మద్యం మత్తులో పురుగుల మందు సేవించి వైద్యం పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. మంగళవారం రాత్రి రాజేష్ మద్యం మత్తులో నిద్రకు ఉపక్రమించి సమయంలో దాహం వేయగా ,మంచం పక్కనే ఉన్న గడ్డి మందును మంచినీళ్లు అనుకొని పొరపాటున తాగడం జరిగిందనివెంటనే తేరుకొని తన అన్న సహాయంతో జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అపస్మారక స్థితిలోకి ఉన్న రాజేష్ కు వైద్యులు ప్రథమ చికిత్స అందించి అనంతరం అక్కడనుండి ఏలేశ్వరం హాస్పిటల్ కి తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్ కు తరలించగా వైద్యం పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు

# భరత్‌రామ్ తాపత్రయం కమీషన్ కోసం... మేము ఆరాటం ప్రజల క్షేమం కోసం

**-ఎన్నికల్లో వైకాపాకు ఓట్లు కాదు... పోట్లే**
**-అరగంట వర్షానికే నగరం జలమయం**
**-ద్విచక్ర వాహనాలు... కార్లు కొట్టుకుపోయాయి**
**-రాజమండ్రిలో నెక్స్ట్ లెవెల్ అంటే ఇదే**
**-కమీషన్ల కక్కుర్తితో నగరాన్ని నాశనం చేశారు**
**-ఆ డబ్బుతోనే ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు**
**-భరత్ రామ్‌పై మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజం**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కమీషన్ల కోసం మార్గాని భరత్ రామ్ తాపత్రయం పడితే... ప్రజల కష్టాలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించేందుకు తాము కృషి చేశామని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ -జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. తిలక్ రోడ్డులోని తన ఎన్నికల ప్రచార శిబిరంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మార్గాని భరత్ రామ్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భరత్ రామ్ చేసిన అభివృద్ధి చూసి జబర్దస్త్ కామెడియన్లు కామెడీ చేస్తున్నారన్నారు. అతను చేసిన అనాలోచిత పనులు... నేను ఇంత అభివృద్ధి చేసేశానా అంటూ చెప్పుకోవడం చూసి అందరూ సెటైర్లు వేస్తున్నారన్నారు. ఎండాకాలంలో కురిసిన అరగంట వర్షానికే నగరం జలదిగ్భంధం అయ్యిందన్నారు. భరత్ రామ్ తనను ఎమ్మెల్యే గెలుపిస్తే రాజమండ్రిని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకువెళతానంటే ప్రజలంతా ఏదో అనుకున్నారని, ఇలా నగరాన్ని నీట ముంచేస్తాడనుకోలేదని ప్రజలకు ఇప్పుడే అర్థమయ్యిందన్నారు. నెక్స్ట్ లెవెల్ అంటే ద్విచక్ర వాహనాలు, కార్లు కొట్టుకుపోవడమేనా భరత్ రామ్ అంటూ ఎద్దేవా చేశారు. అరగంట కురిసిన వర్షానికే నగరంలో రోడ్లు, వీధులన్నీ గంటల జలదిగ్భంధంలో ఉండిపోయాయని, ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులను ఎమర్జెన్సీ విండ్లోంచి బయటకు దించి బస్సును లాడుతో లాగాల్సిన పరిస్థితికి నగరాన్ని భరత్ రామ్ తీసుకువచ్చాడన్నారు. దుబాయ్‌లో వర్షాలు వచ్చి అక్కడి పరిస్థితులను ప్రస్తావించిన కొంతమందికి అక్కడి పరిస్థితులు వేరు ఇక్కడి పరిస్థితులు వేరంటూ ఆదిరెడ్డి శ్రీనివాస్ చురకలంటించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో వర్షాలు వచ్చాయని, కానీ రాజమండ్రిలో జరిగినట్టు ఎక్కడా జరగలేదన్నారు. ఒక వైపు డివైడర్లు కట్టేస్తున్నారు... మరో వైపు ఫుట్ పాత్ ఎత్తు పెంచేస్తున్నారు వర్షపు నీటి అవుట్ లెట్ లేకుండా చేస్తున్నారు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని తాము ముందునుంచి మేము చెబుతూనే ఉన్నామని, తాము చెప్పినట్టే జరిగిందన్నారు. భరత్ రామ్ 25 శాతం కమీషన్ కారణంగా నగరం నష్ట పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్‌తో పాటు వాటర్ స్ట్రీట్స్‌ను కూడా భరత్ రామ్ తీసుకువచ్చాడని మండిపడ్డారు. నగరంలో జరిగిన నష్టానికి భరత్ రామ్, అధికార యంత్రాంగం బాధ్యత వహించాలన్నారు. ఆరోగ్య కరమైన రాజమండ్రి అంటూ తాము చేసిన డిక్లరేషన్ పట్ల వైకాపా వారు చాలా హేళన చేశారని, వర్షం కారణంగా నగరంలో జరిగిన దానికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నగరం చాలా అనారోగ్యంగా ఉందని, దీన్నే క్లీన్ సిటీ అంటారా అంటూ నిలదీశారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసమే కంబాలచెరువు, ఆర్యాపురం చెవురులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా రెండు రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా 25 డివిజన్‌లో చిన్ని అనే వ్యాపారి 5 ఏళ్ల కష్టం 70 లక్షల రూపాయలు నష్టపోయాడని దీనికి కారణంగా భరత్ రామ్ అనాలోచితంగా చేసిన రోడ్డు, డ్రైనేజీ నిర్మాణమే అని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన తన వద్దకు సదరు వ్యాపారి వచ్చి తన ఐదేళ్ల కష్టం 70 లక్షలు నష్టపోయాయనని, ఆత్మహత్య చేసుకుందామంటే పిల్లలు గుర్తొచ్చారన్నా అంటూ కన్నీటిపర్యంతమయ్యాడని అన్నారు. దానవాయిపేటలో ముక్కలు ముక్కలుగా రోడ్డు నిర్మాణం చేయడం వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 16 ఏళ్లు తాము పదవుల్లో ఉన్నా రాజమండ్రి ఎప్పుడూ నీట మునగలేదన్నారు. తమ హయాంలో చేసిన పనులన్నీ చాలా ప్రణాళికాబద్ధంగా చేశామన్నారు. సిఎస్ఆర్ నిధులు, తదితర నిధులు తీసుకువచ్చి తాము చాలా అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అడ్డుకాదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో వారిగి తగిన గుణపాఠం చెబుతారన్నారు. పేపరు మిల్లులో కుమ్మక్కు... భూముల్లో దోపిడీ ఇలా దోచేసిన సొమ్ముతోనే ఇప్పుడు ఎన్నికలకు వచ్చారని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అవగాహన లేని వ్యక్తులు మనకు ప్రజా ప్రతినిధులుగా వద్దని ప్రజలే అంటున్నారన్నారు. మీడియా సమావేశంలో నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీ రామయ్య, ఉమా మార్కండేయస్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, కనకాల రాజా, ముసిని బాబురావు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు వద్ద అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని తొండంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త పెరుమాళ్ళపురం, గడ్డిపేట మరియు శృంగవృక్షం గ్రామాలలోని పోలింగ్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. తొండంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒంటిమామిడి చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఒంటిమామిడి చెక్‌పోస్ట్ ను జిల్లా ఎస్పీ సందర్శించి ఓటర్లను మభ్యపెట్టేందుకు డబ్బు, మద్యం మరియు ఇతర ఉచిత కానుకలు పంపిణీ మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్ పోస్ట్‌లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని, ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని విజ్ఞప్తి చేస్తూ గ్రామస్థులు గొడవలు, అల్లర్లకు దూరంగా ఉంటూ గ్రామాల్లో అందరూ సోదర భావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ బ్రాహ్మణ పక్షపాతి అని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, విజయవాడ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. బ్రాహ్మణ సొసైటీ ద్వారా బ్రాహ్మణ వర్గాలకు పెద్ద ఎత్తున వ్యక్తిగత, గ్రూపు రుణాలు ఇవ్వడం జరుగుతోంది అన్నారు. గురువారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నివాసంలో ఆయన బ్రాహ్మణ ఆత్మీయ బ్రాహ్మణ సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పి.కే.రావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అర్చకులకు వంశపారంపర్య హక్కులు కల్పించి పదవి విరమణ తొలగించడం జరిగింది అన్నారు. వారికి ఓపిక ఉన్నంతసేపు అర్చకత్వం చేసుకునే వెసులుబాటు జగన్ కల్పించారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బ్రాహ్మణులు సొసైటీ పేరిట బ్రాహ్మణ బ్యాంకు ఏర్పాటు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వంకి దక్కింది అన్నారు. వైసిపి ఐదేళ్ల ప్రభుత్వంలో 784 కోట్ల రూపాయలను బ్రాహ్మణ సంక్షేమం కోసం వెచ్చించడం జరిగిందని, టిడిపి హయంలో కేవలం 260 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా గరుడ పథకంలో మృతిచెందిన కుటుంబాలకు పదివేల పంతున ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఎక్కడా పెండింగ్ పెట్టకుండా ఇవ్వడం జరిగింది అన్నారు. బ్రాహ్మణులు ఏకతాటి పైకి వచ్చి వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు కందాల కనకదుర్గ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక డాక్టరు బి.వి.రాజు ఫౌండేషన్ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీలో ఆచంట నియోజకవర్గం సంబంధించి గురువారం స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటరును పరిశీలించి,అధికార్లకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. పోలింగు ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టు ప్రక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి జిల్లా కలెక్టరు అరా తీసారు. బస్సు రూట్లు, వాహన పార్కింగు, పోలింగు సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు,ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగు రూమ్‌లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్,కౌంటంగు హాలులో సిసి కెమేరాల ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగు హాలు,కౌంటింగ్ హాలులో ఆర్వోలువుండు స్థలం,రిజల్ట్ బోర్డు ఏర్పాటు,పోలీస్ కంట్రోల్ రూమ్,తదితర ఏర్పాట్లను యుద్ధప్రాదిపతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు ముగిసిన తదుపరి అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి వారికి కేటాయించి స్ట్రాంగు రూమ్‌లకు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను అనుసరించి, ప్రోటోకాల్ ప్రకారం పూర్తి భద్రతతో చేర్చాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆచంట నియోజక వర్గం ఆర్వో వి.స్వామి నాయుడు, తహాశీల్దారు ఐ.పి.శెట్టి, ఎలక్షన్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సంక్షేమమే విజయం సాధిస్తుంది

## - వద్దిపర్రు ఆత్రేయపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు చేసిన సంక్షేమమే జరగనున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందని, ప్రజలందరూ పార్టీ తరపునే ఉన్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆయన వద్దిపర్రు ఆత్రేయపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈయనకు ఆత్రేయపురంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా గడపగడపకు సంక్షేమం అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, చిలువూరి రామకృష్ణంరాజు, కొరుప్రోలు వెంకటేశ్వరరావు, ముదునూరి కృష్ణంరాజు, పచ్చిమట్ల గోపాల రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13,656 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

**భీమవరం,మేజర్‌న్యూస్:** మే 6 నుండిమే8వ తేదీ వరకు4రోజులుగా నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల నందు పోస్టల్ బ్యాలెట్‌ను 13,177 మంది వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. గురువారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో 479 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా నేటి వరకు మొత్తం 13,656 నంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా గురువారం ఆచంటలో 28 మంది, పాలకొల్లులో 30 మంది,నరసాపురంలో 37 మంది, భీమవరంలో 255 మంది, ఉండిలో 34 మంది,తణుకులో 32 మంది,తాడేపల్లిగూడెంలో 63 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడం జరిగిందన్నారు. శుక్ర,శనివారాల్లో సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు నందు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

## - 11వ తేది సాయంత్రం 6 నుంచి 14వ తేదీ సాయంత్రం 6 వరకు

## - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడంకోసం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973లోని 144 సెక్షన్ కింద అధికారాలను అమలు చేస్తూ ఈనెల 11వ తేదీ శనివారం సాయంత్రం 6.00 గంటల నుంచి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6.00 గంటల వరకు నిషేదం అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు.చట్టవిరుద్ధమైన సమావేశాలు, బహిరంగాసభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేదమన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా, 5గురు కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయుధాలు,తుపాకిలు, పదునైన వెపన్లు, లాఠీలు, కర్రలు,రాళ్లు వంటివి వెంట తీసుకువెళ్లడం, ప్రదర్శించడం నిషేధమని ఆయన స్పష్టం చేశారు.

# నియోజకవర్గ సంక్షేమమే నా లక్ష్యం

## -ప్రభంజనంగా జగ్గిరెడ్డి ప్రచారం

## -జననీరాజనాలతో బ్రహ్మరథం



**కొత్తపేట,మేజర్ న్యూస్:**నియోజకవర్గ సంక్షేమమే ఆయన లక్ష్యం..అభివృద్ధి ఆయన ధ్యేయం..నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామానికి వెళ్లిన జగ్గిరెడ్డి ప్రచార యాత్ర జననీరాజనాలతో ప్రభంజనం సృష్టిస్తుంది.సంక్షేమ పథకాలను మా ఇంటి వద్దకే అందించిన జగనన్నకే మా మద్దతు అంటూ పెద్ద ఎత్తున జగ్గిరెడ్డికి ఆదరణ లభిస్తుంది.భారీ పూల గజమాలలతో ఆయన అభిమానులు ఘన స్వాగతం పలికారు.కొత్తపేట గ్రామంలో చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగింది.మే 13 న జరగనున్న ఎన్నికలలో బ్యాలెట్ నందు 3 వ నెంబర్ బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా రాపాక వరప్రసాదరావు ని అఖండ మెజారిటీతో గెలిపించాలని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు.మంచి చేసిన వారిని గుర్తుపెట్టుకొని వారి మంచిని తప్పకుండా మేము కోరుకుంటామని, సంక్షేమ పథకాలు అన్ని గ్రామ సచివాలయ,వాలంటీర్ వ్యవస్థ ద్వారా మా ఇంటి వద్దకే పంపిన జగనన్నకే మా మద్దతు తెలుపుతామని ప్రజలు తేల్చి చెప్తున్నారు.

# కాపు యువత భవిష్యత్తును నాశనం చేసిన ఈ వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టండి

## - కాపు జేఈఏసీ నాయకులు వాసిరెడ్డి, ఆకుల ఆరేటి ప్రకాష్ పిలుపు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రూరల్ పంతం నానాజీ విజయాన్ని కాంక్షిస్తూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత, కాపు రిజర్వేషన్ పోరాట ఉద్యమ నేత, రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నప్పుడు, కాపులకి ఇచ్చిన మాట ఆలస్యమైనందున, కాపులను బీసీ (ఎఫ్) క్యాటగిరిలో చేరుస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించగా, ఆలస్యం అవుతుందన్న కారణంగా, కేంద్రం ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 5% ఇస్తూ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జీవో జారీ చేశారని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశారని, ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయలు చొప్పున, ఐదు సంవత్సరాలకే 5000 కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించారని గుర్తు చేశారు. విదేశీ విద్యలో భాగంగా 10 లక్షల రూపాయలు సబ్సిడీ లోన్లు కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల వారికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 500 కాపు భవనాలను ఏర్పాటు చేయటానికి స్థలాలు, నిర్మాణాలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంకురార్పణ చేసిందన్నారు. లక్ష రూపాయల సబ్సిడీతో 2 లక్షల రూపాయలు కాపు బలిజ ఒంటరి తెలగా కులాలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ద్వారా లోన్లు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాపు జేఏసీ నాయకత్వంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బడ్జెట్‌లో రూ.2 వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదేనని పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం ప్రకటించినా, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరమని ఆయనన్నారు. హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని, కేంద్రం ప్రభుత్వం గానీ కాపు రిజర్వేషన్ అంశాన్ని వ్యతిరేకించలేదని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని రామకృష్ణ ప్రశ్నించారు. ఏ రకంగా జగన్మోహన్ రెడ్డిని నమ్మాలి అని నిలదీశారు. ఒక జాతి పోరాడి సంపాదించిన రిజర్వేషన్ తీసేయటం అనేది చాలా దుర్మార్గ చర్య అని రామకృష్ణ విమర్శించారు. జిల్లాల పునర్విభజనలో జిల్లాలకు శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్ రంగారావు, కన్నెగంటి హనుమంతు, పెరియర్ రామస్వామి, కూర్మా వెంకట రెడ్డి నాయుడు మొదలగుకాపు నేతల పేర్లు ఒక్కటి కూడా పెట్టకుండా తీవ్ర నిర్లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం రాక ముందు కాపులు అనుభవించిన బీసీ రిజర్వేషన్లు నేడు అందకపోవడంపై కాపు సామాజికవర్గం తీవ్ర ఆవేదనలో ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సమావేశాల్లో 2024 ఎన్నికలు మేనిఫెస్టోలో సెలవిచ్చారని, ఆ లెక్కన ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్ ప్రకారం 30 వేల ఉద్యోగాలు కాపులు కోల్పోయారని, మెడిసిన్, ఇంజనీరింగ్, తదితర ఉన్నత విద్యల్లో అవకాశాలు కాపు యువత కోల్పోయిందని ఆకుల రామకృష్ణ విమర్శించారు. ఉద్యోగులను ఈ.డబ్ల్యూ.ఎస్. కేటగిరిలో 5% రిజర్వేషన్ కల్పిస్తూ, చేసిన యాక్ట్ నెం-14/2019 అమలు చేస్తూ, 08-03-2019 సంవత్సరంలో జారీ చేసిన జీవో నెం-45/2019 ఆపివేసి, కాపు యొక్క ఆలోచనను ఆశయాలను తుంగలో తొక్కారని రామకృష్ణ విమర్శించారు, ఎస్సీ బీసీ, ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలని, రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చిన, జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని, ఎన్డీఏ బలపరిచిన కూటమి అభ్యర్థులు గెలిపించాలని రామకృష్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాపు కౌలు రైతులకు రైతు భరోసా తీసివేసి, కులవివక్షతకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణ సౌకర్యానికి జగన్ మోహన్ రెడ్డి మంగళం పాడారన్నారు. మెగా డీఎస్సీ అన్నారు దగా డిఎస్సి చేశారు అంటూ మండిపడ్డారు. లాండ్ టైటిలింగ్ యాక్ట్ పెట్టి రైతుల భూములు లాక్కోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కపట ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని. చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఊసే లేదన్నారు. ప్రత్యేక హోదా ఎక్కడని అడిగారు. మద్యపాన నిషేధం ఎక్కడ అంటూ నిలదీశారు. ఆస్తి పన్ను పెంచారు, ఆర్టీసీ చార్జీలు పెంచారు, కరెంటు చార్జీలు భారీగా పెంచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్- డీజిల్ ధరలు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్లోని ఎందుకు ఎక్కువ అని ప్రశ్నించారు. చెత్త మీద పన్ను వెయ్యాలని ఎందుకు ఆలోచన వచ్చిందన్నారు. నిత్యవసరాల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి, ఎందుకు అదుపు చేయలేకపోయారు అని రామకృష్ణ ప్రశ్నించారు. మనకు మేలు చేసేవారినే గెలిపించుకోవాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధిలో దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, కాపు సామాజికవర్గం, పౌర సామాజిక వర్గం గుర్తించి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు, సైకిల్ గుర్తు, గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓట్లు వేసి, అఖండ టిడిపి మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన కాకినాడ రూరల్ నియోజకవర్గఅభ్యర్థిగా పోటీ చేస్తున్న పంతం నానాజీ కి గాజు గ్లాసు గుర్తుపై, కాకినాడ పార్లమెంటు ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకుల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాపు రాష్ట్ర జేఏసీ నాయకులు, ఆరేటి ప్రకాష్, వాసిరెడ్డి ఏసుదాసు, మాధవరపు తాతాజీ, అడబాల సత్యనారాయణ, వేమన శ్రీనివాస్‌రావు, ములగాల శ్రీనివాసరావు, సిద్ధ నూకరాజు, సురేష్ నాయుడు, కూరాకుల చినబాబు, త్రినాధరావు, తిరుమలరావు, బావిశెట్టి ప్రసాద్, యర్రంశెట్టి సాయిబాబు, గోపిశెట్టి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ దేవీ కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుంది.

## - టీడీపీ నాయకులు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** గోమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి కుటుంబానికి టీడీపీ పార్టీ అండగా ఉంటుంది అని టీడీపీ మండల నాయకులు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గోమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ కుమారుడు పాయం జితేంద్రబాబు (15) నెల్లిపాక ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద గేదలను తోలుటకు వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందాడు. దాంతో గోమ్ము కొత్తగూడెం గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. పాయం జితేంద్రబాబు పార్థవ దేహాన్ని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్వా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, తెలుగు రైతు అధ్యక్షులు కానూరి బుల్లయ్య, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు చేకూరి రమేష్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటీసి గోడేటి రవి కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు, టీడీపీ నాయకులు ముప్వా రాము సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీటీసీ పాయం దేవి కుటుంబాన్ని పరామర్శించారు. టిడిపి పార్టీ పాయం దేవి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.